PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 74 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 14 మార్చి 2025

16న జరిగే సీఎం బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు






● 22న జెఏసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం ● పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్ ● తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
● భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం
● ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

**న్యూఢిల్లీ,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన వివరాలు 2లో

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

● ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్
● సమావేశాలు ముగిసేవరకు వేటు
● జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
● దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
● ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్





**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు - సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. వివరాలు 2లో

# 15 నుంచి ఒంటిపూట బడులు



**హైదరాబాద్,13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశా లకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని వివరాలు 2లో

# తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

- ఎట్టకేలకు చట్టసభలోకి దాసోజు శ్రవణ్



**హైదరాబాద్,13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి వివరాలు 2లో

# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

☛కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం☛వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు☛రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో వివరాలు 2లో

# ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

☛మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ ఆరోపణ

**హైదరాబాద్,13 (పిసిడబ్ల్యూ న్యూస్):**జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు



తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.



## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

- జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

## స్పీకర్ ను బెదిరించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడారు: శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**గవర్నర్ ప్రసంగానికి సంబంధం లేనివి మాట్లాడితేనే మా సభ్యులు స్పందించారని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. స్పీకర్ ను బెదిరించేలా మాట్లాడిన వ్యాఖ్యలు ప్రజలంతా చూస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డికి శ్రీధర్ బాబు రీకౌంటర్ ఇచ్చారు. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. పదేళ్లలో వాళ్లేం చేశారు.ఏడాదిలో తామేం చేశామో.. చెప్పే ప్రయత్నం చేశామని తెలియజేశారు. 14 నెలల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని పేర్కొ న్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏం



చేయలేదో ప్రజలకు చెప్పామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

☛సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం☛బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం





## రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ హొలీ శుభాకాంక్షలు

**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**హొలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దినదినాభివృద్ధి సాధిస్తూ, అగ్రగామిగా నిలుస్తున్న తెలంగాణలో అన్నివర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో హొలీ వేడుకలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అందరూ సంతోషంగా పండుగ జరుపుకొని హొలీ ప్రాముఖ్యతను చాటాలని పిలుపునిచ్చారు. చిన్నా, పెద్ద, ఆడా, మగ తేడాలేకుండా ఉత్సాహంగా జరుపుకొనే హొలీ పండుగలో సహజమైన రంగులనే వాడాలని, రసాయన రంగులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాఓజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళిసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ–1, డీ–2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ–1, డీ–2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ–వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.



# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ పక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాటా్లడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమాన కరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యే లను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హొదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

- జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**న్యూఢిల్లీ,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

- సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం
- బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం



**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ శాసన సభలో బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ విధానాలపై బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మేము ఏ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టంగా చెప్పగలము. ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాలకు ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు విద్యాబోధన సక్రమంగా అందించాలని సూచిస్తున్నాం' అని చెప్పారు. నిజానికి అప్పులు ఉన్నాయనే విషయం మాకు తెలుసు. అయితే, ఆర్థిక వ్యవస్థీకరణ చేస్తున్నాం. తెలంగాణ ఆర్థికంగా ఎదిగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ పరిపాలన అనుభవం కలిగినది, పాత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్నాం' అని ఆయన వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ, 'కేంద్రం పెద్దన్న లాగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. బీజేపీ నేతలు తులం బంగారం గురించి మాట్లాడుతున్నారు. 15 లక్షల రూపాయలు అందిస్తామని చెప్పారు, ఏమైపోయాయి? రైతులకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ వారి కోసం ఉరి చట్టాలు తీసుకొచ్చారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు' అని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే నిధులను కేంద్రం తిరిగి ఇవ్వడం లేదు. పైగా, బాత్రూంలపై, రేషన్ షాపులపై బీజేపీ నేతల ఫోటోలు పెట్టాలని చెబుతున్నారు' అని మంత్రి మండిపడ్డారు. 'రైతు రుణమాఫీపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కానీ, తెలంగాణ ప్రభుత్వం నిర్మల్ నియోజకవర్గంలో 23,906 మంది రైతులకు రూ.202.55 కోట్ల రుణ మాఫీ చేసింది. రెండు లక్షల లోపు రుణమాఫీ అమలు చేయడం ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తున్నాం. నిర్మల్‌కు వచ్చి దీనిపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం' అని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమాన్ని ఒక్క అడుగు కూడా తగ్గించదని, అభివృద్ధే తమ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీజేపీ అనవసర విమర్శలు చేయడం మానేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

# ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొన్నం

- ఈ సస్పెనషన్ ఓ లెక్క కానేకాదు: జగదీశ్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చామని.. ఈ సస్పెన్షన్ తనను ఏమాత్రం భయపెట్టలేదని సూర్యాపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులతో కలిసి అంబేద్కర్ భారీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ రోజు రాష్ట్రంలో ఏం జరుగుతుందో.. శాసనసభలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూశారు. మేం మాట్లాడుతున్న సందర్భంలో దురదృష్టవశాత్తు.. శాసనసభలో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడుతున్న దాన్ని లైవ్ కూడా ఇవ్వడం లేదని ప్రజలు మాకు చెబుతున్నరు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం నిజాలు దాచిపెడుతామనుకుంటే సాధ్యం కాదని అన్నారు. శాసనసభలో ఒక్కరోజు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్ కానీ, ఇతరులను కించపరిచేవిధంగా, శాసనసభ హుందా తనాన్ని తగ్గించే విధంగా కానీ నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ప్రత్యేకించి చైర్‌కు సంబంధించి.. స్పీకర్ అధికారాలు ఏందో.. స్పీకర్ విధులు ఏంటో అన్నీ నాకు తెలుసు. ఎక్కడా కూడా స్పీకర్ గౌరవానికి భంగం కలిగించే పద్ధతుల్లో మాట్లాడలేదు. ఇది కేవలం ప్రభుత్వ కుట్ర. ఈ చర్యకు స్పీకర్ సమ్మతిస్తరని నేను అనుకోవడం లేదు. ఎంత దురదృష్టకరమంటే.. జరిగింది చర్చ నాకు, కాంగ్రెస్ పార్టీకి మధ్యన. స్పీకర్ పెద్దమనిషిగా.. రెఫరీగా ఉంటారు కాబట్టి.. ఆయనను పదేపదే రిక్వెస్ట్ చేశాను. కాంగ్రెస్ సభ్యులు ఇద్దరు 1.20గంటలు మాట్లాడారు. అప్పుడు మా సభ్యులు అభ్యంతరం తెలుపలేదు.. వారు సాఫీగా మాట్లాడుకున్నరు' అని తెలిపారు.స్పీకర్ నాకు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాట్లాడేందుకు కేసీఆర్ నాకు అవకాశం ఇచ్చారు. నేను దానికి సంబంధించి రాత్రి జిల్లాలోని రైతులు, అన్నివర్గాల ప్రజలతోని మాట్లాడాను. వాళ్ల సమస్యలను ఎలా ప్రతిబింబించాలి.. రాష్ట్రంలో ఎండిపోతున్న పొలాలు, అక్కడ రైతులు చెబుతున్న బాధలు.. వివిధ వర్గాల ప్రజలు ఎలా మోసపోయామని చెబుతున్నరో.. వాటన్నింటిని శాసనసభలో మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశాను. అందులో ఎక్కడా ఒక్క తప్పుమాట, పొరపాటు మాట.. స్పీకర్‌ను కించపరిచే మాట లేదు. ప్రభుత్వాన్ని నిలదీసే మాట ఉంది. ప్రభుత్వం బట్టలు విప్పే మాట ఉంది.. ఉండి తీరుతుందని అన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షంగా మా బాధ్యత అన్నారు. శాసనసభలో ఆపినంత మాత్రానా.. ప్రజాక్షేత్రంలో మమ్మల్ని ఆపలేరు' అని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

# వరంగల్ పశ్చిమలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి

- రాష్ట్ర డిజిపిని కలిసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజవర్గ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరుతూ.. రాష్ట్ర డిజిపి కి వినతి పత్రం అందజేశారు. శాంతి భద్రతలు,ట్రాఫిక్ సమస్యలపై అదనపు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు చేయాలని లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా,కొత్తగా ఏర్పాటు జరుతున్న కాలనీల కోసం నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల భద్రత దృష్ట్యా శాయంపేట, వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కే యు సి(కాకతీయ యూనివర్సిటీ సర్కిల్) పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.వరంగల్ కమిషనరేట్ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.అందుకు సంబదించి స్థానిక శాసన సభ్యుడిగా ప్రజా అవసరాల దృష్ట్యా శాయంపేట ,వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్, కే యు సి పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తన లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే లేఖపై డీజీపీ సానుకూలంగా స్పందించారు.

# ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లు మంజూరు..

- పెద్ద మొత్తలో నిధులు మంజూరు చేసిన సీఎంకి ఘన స్వాగతం పలకాలి..
- ఈ సభ ద్వారా ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సీఎం దృష్టికి తీసుకువెళ్ళాలి
- అందరం కలిసికట్టుగా పని చేసి సభను విజయవంతం చేసుకుందాం..





**హనుమకొండ, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒక్క ఏడాది కాలంలోనే ఒక నియోజకవర్గ అభివృద్ధికి రూ. 800కోట్ల నిధులు కేటాయించడం చాలా గొప్ప విషయమని, ఇది మన పైన, మన నియోజకవర్గం పైన ముఖ్యమంత్రి కి ఉన్న ప్రేమకు నిదర్శనమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం వేలేరు మండల కేంద్రంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్లో వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభ జన సమీకరణ పై గ్రామాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి రూ. 800 కోట్లు మంజూరు చేసి ఆ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ జన సందోహంతో ఘన స్వాగతం పలకాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మనం అడిగిన వెంటనే కాదనకుండా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న మంత్రికి మనందరం ధన్యవాదాలు తెలిపి నియోజకవర్గంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కావున నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మనందరం కలిసికట్టుగా పనిచేసే 16వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. పార్టీలో ఎవరూ గొప్ప కాదని, పార్టీ నే గొప్ప అని కావున కొత్త పాత అనే భేదం లేకుండా అందరం సమిష్టిగా కలిసి పనిచేయాలని తెలిపారు. స్టేషన్గన్పూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలం పెరిగిందని ఈ సభ ద్వారా మన బలమేమిటో నిరూపించుకోవాలన్నారు. వచ్చే జూన్ నాటికి వేలేరు మండలంలోని ప్రతి చెరువుకు గోదావరి నీళ్లు తీసుకువస్తాను హామీ ఇచ్చారు. అలాగే మల్లన్న గండి లింక్ వన్ పనులను వచ్చే వర్షాకాలంలో పూర్తిచేసి పంట పొలాలకు సాగునీరు అందించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపు మండల కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని, అలా చేయని యెడల స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్లు అడగనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా కోసం వినతి పత్రం అందజేత..

**కరీంనగర్ టౌన్ మార్చి 13(పిసి డబ్ల్యూ న్యూస్):** ఈనెల 18 నుండి వచ్చే నెల 04 వరకు జరిగే బిఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు రంజాన్ పండుగ తర్వాత నిర్వహించాలని కాంగ్రెస్ మైనారిటీ జిల్లా చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో శతవాహన వీసీ ఉమేష్ కుమార్ ఎగ్జామినేషన్ కంట్రోలర్ లను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, రంజాన్ ఉపవాస దీక్షలు ఉండడం వలన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు పరీక్షలకు దూర ప్రాంతాల నుండి రావాలంటే చాలా కష్టం ఎండా కాలం మరియూ రంజాన్ ఉపవాస దీక్షలు చాలా కష్టంగా ఉంటుంది, కావున పరీక్షలు వాయిదా వేయాలని వారిని వినతి పత్రం రూపంలో వేడుకోవడం జరిగింది, దీనికి వైస్ ఛాన్సలర్ సాధ్యమైన వరకు ప్రయత్నం చేస్తాను అని అన్నారు, కలిసిన వారిలో ఎస్.కె అక్బర్ అలీ, పెద్దపల్లి కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, ఎండీ కలిమోద్దీన్, ఆరిఫ్ ఖాన్, ఇర్షాద్, ఎండీ తాజ్ తదితరులు ఉన్నారు.



# హెూలీ పండుగను సురక్షితంగా జరుపుకుందాం:జిల్లా ఎస్పీ శబరిష్

- హెూలీ పండుగ సందర్భంగా

**ములుగు జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు కొన్ని సూచనలు**



**ములుగు జిల్లా, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో 6:00 గంటల నుండి 12 గంటల వరకు హెూలీ పండుగ జరుపుకోవాలి తరువాత మీ కుటుంబ సభ్యులతో సమయాన్ని ఆనందంగా ఉల్లాసంగా గడపండి చర్మానికి పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను ఉపయోగించండి నీటి బెలూన్లు గాజు పొడి కలిపిన రంగులు వాడరాదు ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా పరస్పర గౌరవంతో పండుగను జరుపుకుందాం ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్రంగా నేరంగా పరిగణించబడుతుంది మద్యం సేవించి వాహనం నడపకండి మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం ఈ పండుగ సమయంలో మీ అజాగ్రత్త రెండు కుటుంబాలలో (మీ కుటుంబంతో పాటు అవతలి వారి కుటుంబంలో కూడా) విషాదం నింపవచ్చు ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలను సమూహాలుగా తరలించడం వీధుల్లో అవాంఛిత రీతిలో తిరగడం అనుమతించబడదు ప్రజాస్థలాల్లో బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం అసభ్యంగా ప్రవర్తించడం మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం మర్యాదగా వ్యవహరించి ప్రశాంతమైన పండుగను జరుపుకుందాం ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయండి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రజలకు అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే ఏ చర్యైనా తీవ్రంగా పరిగణించబడుతుంది ఈ హెూలీ ప్రేమ ఐక్యత సంతోషాన్ని విస్తరించేలా జరుపుకుందాం ఈ పండుగ మీ జీవితంలో ఆనందం ఐక్యత శాంతి సమృద్ధిని తెచ్చిపెట్టాలని మనసారా కోరుకుంటున్నాము

# 16న జరిగే సీఎం బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి





**హనుమకొండ, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** 16న నిర్వహించే బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ఎల్ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభ జనసమీకరణ పై గ్రామాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాకున్న ఏకైక స్వార్థం నియోజకవర్గ అభివృద్దే నని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎల్లప్పుడూ తాపత్రయపడతానని అన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 800 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీసుకువచ్చి ఈ 800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపించడంతో పాటు, నియోజకవర్గంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తీసుకోవడం కోసమే లక్ష్యంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలని కోరారు. మన నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలన్నా, ముఖ్యమంత్రికి మన నియోజకవర్గం పై ఉన్న అభిమానాన్ని కాపాడుకోవాలన్న ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి గారు భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి: కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ, మార్చి 13 (పి సి డబ్ల్యూ న్యూస్):** ఇంటర్మీడియట్ , పదో తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డు లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల (ధర్మసాగర్)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలా రాస్తున్నారు, నీట్, ఎంసెట్ లకు దరఖాస్తు చేశారా అని కలెక్టర్ జూనియర్ కళాశాల విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి క్లాసురూములకు వెళ్లి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.వార్షిక పరీక్షల సన్నద్ధత గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అందులో ఉన్న వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసెట్, నీట్ పరీక్షల పుస్తకాలను కళాశాల విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు. వంట గది, స్టోర్ రూమ్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని, కూరలను పరిశీలించారు. విద్యార్థినులకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో అల్పాహారం, భోజనం, అందించే మెనూ చార్ట్ ను పరిశీలించారు. విద్యార్థినులకు సంబంధించిన టాయిలెట్స్ ను పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థినులతో పాటు వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థినులతో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు బాగా



సన్నద్ధమై ఫలితాల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రంలో జిల్లా పేరును నిలపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యథాస్థానానికి పాఠశాల, కళాశాలను తరలించేందుకు అక్కడ కావాల్సిన వసతి సదుపాయల గురించి ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిని మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులకు కలెక్టర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రి అందజేశారు. పదో తరగతి హాల్ టికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన అంబేద్కర్ సంఘం నాయకులు





**చిట్యాల, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజయ్య బుర్ర తిరుపతి గార్ల తండ్రి , బిజెపి సీనీయర్ నాయకులు బుర్ర కనకయ్య ఇటీవల మృతి చెందినాడని మృతుని కుటుంబ సభ్యులను అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ఆద్వర్యంలో పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన చిత్ర పటానికి పూలమాలలు పూలు వేసి నివాళులర్పించారు అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. పరామర్శించిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుర్రపు రాజేందర్ జన్నే యుగేందర్ ఎమ్మార్పీఎస్ పుల్ల ప్రతాప్.కనకం తిరుపతి పాముకుంట్ల చందర్ శీలపాక ప్రణిత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మాజీ జడ్పిటిసి సరితా రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, మార్చి 13(పీసీడబ్ల్యూ న్యూస్):** వేలేరు మండల మాజీ జడ్పిటిసి చాడ సరితా రెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని, గురువారం మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వేలూరులోని వారి స్వగృహానికి వెళ్లి సరిత రెడ్డి ని పరామర్శించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని భరోసా కల్పించిన ఎమ్మెల్యే, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఏ విధమైన సహాయ సహకారాలు అందించడానికి అయినా సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి క్యాంపస్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

**హనుమకొండ, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ప్రభుత్వ భూములను బాసర ట్రిపుల్ఐటీ ఇన్చార్జి వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, హైదరాబాద్ జేఎన్టీయూ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ జగత్ సింగ్, స్థానిక అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. బాసర ట్రిపుల్ఐటీ ఎక్స్టెన్షన్ క్యాంపస్ ఏర్పాటుకు స్థల పరిశీలనకు వచ్చిన ఇంచార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ గోవర్ధన్, విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ లు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావీణ్యను కలిసి ఎక్స్టెన్షన్ క్యాంపస్ స్థాపనకు కావలసిన భూమి ని గురించి వివరాలను తెలియజేశారు. బాసర ట్రిపుల్ ఐటి క్యాంపస్ ఎక్స్టెన్షన్ ఏర్పాటుకు అనువుగా తొలుతా యాభై ఎకరాల భూమి కావాలని ప్రతిపాదించగా , భవిష్యత్తు అవసరాల కోసం మరో 50 ఎకరాలు (మొత్తం 100 ఎకరాల భూమి) కేటాయించాలని బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ లు ప్రాథమిక ప్రతిపాదనలను చేశారు. క్యాంపస్ ఏర్పాటు కోసం కావాల్సిన వంద ఎకరాల భూమి గురించిన వివరాలను కలెక్టర్‌తో సమావేశమై వివరించారు.ఖ



## హెూలీ వేడుకలపై హైదరాబాద్లో పోలీసుల ఆంక్షలు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 13,(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు అసౌకర్యం కలిగించేలా వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు లేదా రంగునీళ్లు చల్లకూడదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వీధులు, బహిరంగ ప్రదేశాల్లో బైకులు, ఇతర వాహనాల్లో గుంపులుగా తిరగకూడదు, మార్చి 13 సాయంత్రం 6 గంటల నుంచి మార్చి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమల్ల ఉంటాయి, ఆంక్షలు ఉల్లంఘించిన వారిపై హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫస్లీ"లోని సెక్షన్ 76 కింద శిక్షార్హులు. కాబట్టి ఎలాంటి విఘాతం కలుగకుండా ఉండాలని హైదరాబాద్ పోలీసు తెలిపారు.

## స్కూల్ వ్యాన్‌ను ఢీకొన్న జిమ్మి వాహనం

### - విద్యార్థులు, డ్రైవర్ క్షేమం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆర్ సి పూర్ బి హెచ్ ఈ ఎల్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. సెయింట్ ఆన్స్ హై స్కూల్ బస్సు విద్యార్థులను తీసుకొని వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న మారుతి సుజుకి జిమ్మి వాహనం (TG 07 H 366) ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న స్కూల్ బస్సును (AP 28TA% 6517)ఢీకొట్టడంతో రెండు వాహనాలు ముందు భాగం ధ్వంసం అయ్యాయి. కానీ ఇరు వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి ఎవరికి కూడా ప్రాణాపాయం కలుగలేదు. ఇరు వాహన డ్రైవర్లు కూడా క్షేమంగా ఉన్నాను. పోలీసులకు సమాచారమ్ అందించారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను కలిసిన కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బాధ్యతలు స్వీకరించగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సిపి సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాంప్రదాయ పద్ధతిలో హెూలీ పండుగ జరుపుకోవాలి: ఎస్పీ పారితోష్ పంకజ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ప్రజలకు నూతన ఎస్పి పారితోష్ పంకజ్ హెూలీ పండుగ రంగుల పై. పలు సూచనలు చేశారు. జిల్లా ప్రజలు హెూలీ పండుగను సహజ సిద్ధంగా తయారు చేసిన రంగులతో ప్రశాంతంగా సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలన్నారు. హెూలీ పండుగ సంధర్భంగా మద్యం సేవించి వాహనాలను పెద్ద పెద్ద శబ్దం చేస్తూ గుంపులు గుంపులుగా తిరుగుతూ శాంతి భద్రతలకు విఘాదం కలిగిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంధర్భంగా ఎస్పీ ప్రజలకు ఈ హెూలీ పండుగ జీవితంలో రంగులు నింపాలని హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన దాస్యం



**హనుమకొండ, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి (శాసనసభ్యుల కోట) దాసోజు శ్రవణ్ కు.., మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హైదరాబాదులో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల గొంతుకను శాసనమండలిలో శ్రవణ్ బలంగా వినిపిస్తారని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరాల వద్ద సిసి కెమెరాలు

- స్పాన్సర్ చేసిన కీసర సి ఐ శ్రీనివాస్
- ధన్యవాదాలు చెప్పిన మాజీ కౌన్సిలర్ మంగళపురి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 13,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ 4 వ వార్డ్ లో గుళ్ళదగ్గర భద్రతని ఏర్పాటు చేసుకోవాలని కీసర సిఐ శ్రీనివాస్ మరియు సెక్టర్ ఎస్ఐ లక్ష్మణ్ ఆదేశాలను అనుసరించి స్థానిక మాజీ కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గుళ్ళ, మసీదుల, చర్చిల సమీపంలో ఎలాంటి అరాచక సంఘటనలు జరగకుండా ఉండడం కోసం ప్రత్యేకంగా సీసీ కెమెరాలు అమర్చటం చేయడం జరిగింది, కీసర సిఐ శ్రీనివాస్ నాలుగోవ వార్డులో మూడు గుళ్ళ వద్ద సీసీ కెమెరాలని ఏర్పాటు చేయడానికి సొంత ఖర్చులతో కెమెరాలను స్పాన్సర్ చేస్తు,మిగతా ప్రార్థన మందిరాల వద్ద సి సి కెమెరాలు మీ చొరవతో ఏర్పాటు చేసుకోవాలని చెప్పి ఆదర్శంగా నిలిచిన సీఐ శ్రీనివాస్,ఎస్ ఐ లక్ష్మణ్ లకు మాజీ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ మరియూ వార్డు ప్రజలు ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలో 4 వ వార్డుఅధ్యక్షులు ఎస్కే బాకర్,4 వార్డు బీసీ సెల్ అధ్యక్షులు మల్లేష్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ షేర్ అలిబాబా దర్గా అభివృద్ధికి కృషి చేయండి

- నూతన అధ్యక్షుడు వాజిద్ అలీకి ప్రొసీడింగ్ అందించిన గులాం అహ్మద్ హుస్సేన్
- ఎమ్మెల్యే సహకారంతో దర్గాలో మౌళిక వసతుల కల్పనకు కృషి
- దర్గా నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ



**తిమ్మాపూర్ మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** హజరత్ షేర్ అలీ బాబా దర్గా అభివృద్ధికి, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అండదండలతో అహర్నిశలు కృషి చేయాలని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా దర్గా అభివృద్ధే, ధ్యేయంగా కమిటీ సభ్యులు పనిచేయాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సూచించారు. గురువారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో నూతన దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీకి, గులాం అహ్మద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ద్వారా వచ్చిన అధికారిక ప్రొసీడింగ్సు (ఎఫ్ఎన్04/కెఎంఎన్ఆర్/ఎంసీ/2020/జెడ్–ఐవి) అందజేశారు. ఈకమిటీ యొక్క కాలపరిమితి 3సంవత్సరాలు ఉంటుందన్నారు. గతంలో ఉన్నటువంటి కమిటీ అధ్యక్షుడు చేసినటువంటి తప్పులను నూతన కమిటీ పాలకవర్గం సరిదిద్దాలన్నారు. స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీల కృషితో, వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈవోల సహకారంతో నూతన కమిటీ పాలకవర్గం ఏర్పడి, ప్రొసీడింగ్ వచ్చిందన్నారు. అక్రాంతమైన దర్గా భూమిని ప్రభుత్వ సహకారంతో, ఎమ్మెల్యే కృషితో న్యాయపరంగా భూమిని దర్గా పరమయ్యేట్లు సాధించాలన్నారు. దర్గా కమిటీ నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి, మౌళిక వసతుల కల్పన కోసం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో కృషి చేస్తామన్నారు. తమ కమిటీ నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణకు, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబుకు, పొన్నం ప్రభాకర్ కు, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనికి, ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ కు, వక్ఫ్ బోర్డు సీఈఓకు, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి, జాయింట్ సెక్రటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీకు, జిల్లా కాంగ్రెస్ సమస్త మైనార్టీ సెల్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇర్ఫాన్ మొయినుద్దీన్, ఆయుబ్ ఖాన్, సయ్యద్ జకీయుద్దీన్ నదీమ్, యూసుఫ్ మీర్జా, సలీం, అలీ షేక్, ఎం.ఏ ఫహీం, ముసా షేక్, మౌలాన అలీముద్దీన్ నిజామీ, ఎంఏ సలాం, లయిఖ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- బీసీ సబ్ ప్లాన్ పై అసెంబ్లీలో ప్రభుత్వ విధానాన్ని ప్రకటించాలి
- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**హనుమకొండ మార్చి 13 (పిసి డబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెడుతుందని, మొదటి బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి రూ. 2 లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో కేవలం రూ. 9,200 కోట్లు మాత్రమే కేటాయించి, అందులోనూ 2% నిధులు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గత బడ్జెట్ మీటింగ్ సమయంలో బీసీ గణంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించారన్న వేణుగోపాల్ గౌడ్ బీసీల జనాభా 56 శాతం ఉన్నారని ప్రభుత్వం అధికారికంగా తేల్చిన నేపథ్యంలో జనాభా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ కు 50 వేల కోట్లు కేటాయించాలని, బీసీ, ఎంబీసీ, సంచార జాతుల కార్పొరేషన్లకు రూ. 5000 కోట్లు కేటాయించాలని, 24 బీసీ కులాల ఫెడరేషన్లు కొనసాగుతున్నందున ప్రతి ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించాలన్నారు. అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ. 7000 కోట్లు, సంక్షేమ కాలేజీ హాస్టళ్లకు, బీసీ గురుకులాలకు సొంత భవనాలు కట్టించాలన్నారు. పూలే ఓవర్సీస్ విదేశీ విద్య నిధులను ఇప్పటివరకు విడుదల చేయలేదని, తక్షణమే పూలే విద్యా నిధికి ప్రతి సంవత్సరం రూ. 100 కోట్లు కేటాయించాలన్నారు. అలాగే బీసీ కులాల్లోని 80 కులాలకు ఆత్మగౌరవ భవనాలు ఆదిలోనే నిలిచిపోయాయని, వాటి నిర్మాణానికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటా పై ఈనెల 16న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ మేధావులు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి నిధులపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణలో విద్యారంగానికి బడ్జెట్ పెంచాలి

- ఎన్‌బిఏంఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లామార్చి 13,(పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రజల జీవన ప్రమాణాలు వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు వారికి అందించే విద్యపై మాత్రమే ఆధారపడి ఉంటాయి. ప్రఖ్యాత అమెరికా సంస్థ బి ఎ వి గ్రూప్, వార్టన్ స్కూల్ ఆఫ్ యూనివర్సిటీ తయారుచేసిన వార్షిక నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యను అందించడంలో కెనడా, స్వీడన్ మొదటి రెండు స్థానాల్లో ఉండగా భారతదేశం 35వ స్థానంలో ఉంది. ఈ సర్వేను 81దేశాల్లో వేల మంది ప్రజలతో ఈ సంస్థ నిర్వహించడం విశేషం. 27.5 కోట్ల మంది విద్యార్థులు, 15,8 లక్షల పాఠశాలలు, 98 లక్షల మంది ఉపాధ్యాయులతో భారతీయ విద్యా వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యా వ్యవస్థగా గుర్తింపు పొందింది. అతి పేద్ద ప్రజాస్వామిక దేశం అతిపెద్ద విద్యావ్యవస్థలో ఉన్న మనం విద్యారంగంలో అనేక విద్యాసంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ ప్రజలకు పూర్తి స్థాయిలో నాణ్యమైన విద్య అందించడంలో సఫలీకృతం కాలేకపోయాం అని రవి రాజ్ రాథోడ్ అన్నారు.**ప్రతి బడ్జెట్లో 8% నిధులు కేటాయించాలి..** నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ ప్రకారం భారతదేశంలో నాణ్యమైన విద్య అందించకపోవడానికి ప్రధాన కారణాలుగా విద్యారంగానికి సరైన బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, దేశంలో 34 శాతం టీచర్లు అర్హత కలిగిన వారు అందుబాటులో లేకపోవడం, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు టీచర్లు అందిపుచ్చుకోకపోవడం, మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు రాణించేలా వారిలో సృజనాత్మకతను పెంచేలా కరికులం లేకపోవడం, దేశంలోని మెజారిటీ బడుల్లో మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడానికి మూల కారణం బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు అధికంగా కేటాయించకపోవడం.21వ శతాబ్దంలో భారతీయ యువత ప్రపంచంతో పోటీ పడాలని వారికి నాణ్యమైన విద్యను అందించాలని, వారిలో సృజనాత్మకతను పెంచాలని భారత ప్రభుత్వం 29 జూలై 2020 రోజున నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చింది. నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం భారతదేశ జీడీపీలో విద్యారం గానికి కనీసం 6% నిధులను కేటాయించాలి. కానీ చాలావరకు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిం చడంలో విఫలం అవడంతో విద్యాసంస్థ బలహీన పడుతుందని రవి రాజ్ రాథోడ్ ఈ సందర్భంగా అన్నారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎంఐఎం నాయకులు...



**కరీంనగర్ మార్చి 13(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గౌస్ఆలం ను, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు కలిసి జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పూల బొకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖకు తమ పార్టీ ద్వారా సహాయ సహకారాలను అందిస్తామని గులాం అహ్మద్ చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హలీం స్టాల్స్, హెూటల్లు, రెస్టారెంట్లు, మిల్క్ హౌస్ లు, ఐస్ క్రీమ్ పార్లర్ లు, టీ స్టాల్స్, ఫ్రూట్ మార్కెట్ వెజిటేబుల్ మార్కెట్ కిరాణా షాపులు వంటివి రాత్రి వేళల్లో తెరిచి ఉంచేలా చొరవ తీసుకోవాలని సిపిని కోరారు. ఇఫ్తార్ వేళలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల నుంచి మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై సిపి సానుకూలంగా స్పందించినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ హాఫ్ ఇజ్ సయ్యద్ ఖాద్రి సమరుద్దీన్ ఇబ్రహీం శర్ఫుద్దీన్, అఖీల్ ఫిరోజ్, అలిబాబా, అజర్, మాజిద్ హుస్సేన్, వాజిద్ అలీ, అంజద్ ఖాన్, సాజిద్, కాజం ఖాన్, సమీ, యఖుబ్, అబ్దుల్లా ఖాన్, సుల్తాన్ మీర్జా, అమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మొల్లమాంబ జయంతి ఘనంగా జరపాలి: తెలంగాణ ఆనంద్..





**కరీంనగర్,మార్చ్13(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కుమ్మర్ల ఆడపడుచు,తొలి తెలుగు కవయిత్రి శ్రీ శ్రీ శ్రీ కుమ్మర మొల్లమాంబ 585 వ, జయంతి సంధర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో గ్రంథాలయంలోమొల్లమాంబ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిండం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెలంగాణ జి.ఎస్ చిత్రపటానికి పూలమాల వేసి.ఈ సందర్భంగా మాట్లాడారు. కవులు కళాకారులకు గుర్తింపు ఉందంటే. ఈ రచయిత మహా తల్లి వలల నేనని తెలంగాణ జీఎస్ ఆనంద అన్నారునాన్నని. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా నాయకులు రాధారపు శ్రీనివాస్,కోరేపులక్ష్మయ్య, నాంపల్లి శంకర్ చందు, తిరుపతి కిష్టయ్య, సదానందం,సతీష్ గంగిపల్లి సతీష్.లక్ష్మి.ప్రమీల. వనజ. కోకిల స్వప్న భారతి పద్మ దొంగ పావని..వీరితోపాటు కవులు రచయితలు నూతనంగా ఏర్పడడం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్ధతుల్లో హెూలీ జరుపుకుందాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హెూలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించ బడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్‌లో.. ఘనంగా inspire one day space & defence expo ప్రోగ్రాం

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన పాఠశాల డైరెక్టర్ డాక్టర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి**



**హనుమకొండ, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండలోని ప్రముఖ శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్‌లో inspire one day space & defence expo ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్, లయన్, ముచ్చ రాజిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని DRDO/ISRO రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ మిస్సైల్స్, రాకెట్స్, లాంచర్స్, శాటిలైట్ ఉపగ్రహాలైన STAR,BRAHMOS,NAG,SLV3,ASLV వాటి యొక్క గొప్పతనాన్ని, పనితీరును విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ అరుణ–రాజిరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ముచ్చరాజిరెడ్డి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ ముచ్చారాజిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, భారతదేశ అంతరిక్ష, రక్షణ సాంకేతికతతో కీలక పాత్ర పోషిస్తూ రాబోయే పలు అంతరిక్ష ప్రయోగాల్లో ముందంజలో అగ్రమిగా ఉండి దేశానికి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. స్టేట్ DRDA స్టూడెంట్ ఆఫ్ కో–ఆర్డినేటర్స్ శివ, మోహనా చారి, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఒంటి పూట బడులు, విద్యార్థులకేనా? గురువులకు లేవా?: విజయ్ కుమార్ నారమళ్ళ.



**కరీంనగర్,మార్చ్13(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం, పాఠశాలలకు మార్చ్ 15వ తారీకు శనివారం నుండి ఒంటిపూట బడులను ప్రకటించింది, ప్రతి ఎండాకాలం ప్రభుత్వ దృష్టికి గురుదక్షిణ తీసుకువచ్చినట్టే, ఈ సంవత్సరం కూడా ఒంటిటపూట బడులు విద్యార్థుల కేనా, ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న గురువులకు సెలవులు ఇస్తారా? లేదా అని విజయ్ ప్రశ్నించారు,విద్యార్థులకు సెలవు రోజుల్లో, యాజమాన్యాలు, ముఖ్యంగా ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన యజమానులు, గురువులకు సెలవు ఇవ్వకుండా, అడ్మిషన్ పేరుతో, మండుటెండలో తిప్పుతూ ఉంటారనీ, అడ్మిషన్లు చేస్తేనే మీకు వేతనాలు, లేకుంటే ఇవ్వము అని యజమానులు చెప్పడం బాధాకరం అని, తల్లిదండ్రుల నుండి 12 నెలల ఫీజులు వసూలు చేస్తూ, కొందరి గురువుల కు మాత్రమే, పూర్తిగా వేతనాలు ఇస్తు, అడ్మిషన్ చేయని వాళ్ళకి కేవలం 9 నుండి 10 నెలలు మాత్రమే వేతనాలు ఇస్తున్నట్టుగా, గురుదక్షిణ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ అన్నారు, ముఖ్యంగా ఈ ప్రైవేట్ విద్యా సంస్థల్లో, మహిళల పరిస్థితి చాలా బాధాకరమని, ఇంట్లో పని చేసుకుని ఉదయమే బడికి వెళ్లాలి, మధ్యాహ్నం ఎండలో అడ్మిషన్స్ కి తిరగాలి, మహిళా గురువులని ఇలా బాధ పెట్టడం సరి కాదని, గతంలో ఎండ తాకిడికి మహిళా గురువులు మరణించారు అనే విషయాన్ని,గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ ఒక ప్రకటనలో తెలియజేశారు, ప్రభుత్వ పాఠశాలల్లో, గురువులు మధ్యాహ్నం ఉంటున్నారా? మరి ఎందుకని ప్రైవేట్ గురువులని యాజమాన్యాలు పిలిపిస్తున్నారనీ, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పుకోవాలో తెలియక, బాధపడుతున్న గురువులు, విజయ్ , మద్ది పద్మ దృష్టికి తీసుకువచ్చారు, విద్యార్థులకీ మాత్రమే కాకుండా, గురువుల కు కూడా సెలవు ఇచ్చేలా, విద్యాధికారులు, కలెక్టర్లు చర్య తీసుకోవాలని విజయ్ డిమాండ్ చేశారు.

## 16న కన్నెగంటి 'భుజం మీద భూమి' పుస్తకావిష్కరణ






**ఖమ్మం, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రముఖ కవి, వాగ్గేయ కారుడు, పాఠ్య పుస్తక రచయిత, ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య కలం నుండి జాలువారిన 'భుజం మీద భూమి' కవితా సంపుటిని ఈ నెల 16న ఆవిష్కరించనున్నట్లు జాషువా సాహిత్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు మువ్వా శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని న్యూవిజన్ కాలేజీలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వివుర్శకులు జి.లక్ష్మీనర్సయ్య, జిహెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు ఆర్.వీరాస్వామి, జిల్లా విద్యాశాఖాధికారి ఇ.సోమశేఖరశర్మ హాజరై ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ విమర్శకులు సైదులు ఐనాల సమీక్షించనున్నట్లు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమానికి రచయిత్రి వురిమళ్ల సునంద, కవులు రౌతు రవి, వ్నేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, పోతగాని సత్యనారాయణ, యనగందుల దేవయ్య, నామా పురుషోత్తం, అమృతవర్షిణి జయరాజు, టిడబ్ల్యూఆర్ఎస్ లెక్చరర్ఎస్.రవికుమార్, సిపిఎం నాయకులు సిహెచ్ చలపతిరావు, టిజిఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, కన్నెగంటి అరుణకుమారి, ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు గుండెపాక నర్సయ్య, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, కవి కోంద్రు బ్రహ్మం తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు, సాహిత్యాభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ యు రాములు లేని లోటు తీర్చలేనిది...

**● కామ్రేడ్ యు రాములు పోరాట స్ఫూర్తితో బలమైన కార్మిక పోరాటాలు నిర్మిద్దాం ● వర్ధంతి సభలో జూపాక శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి.CPI ML మాస్ లైన్ ప్రజా పంథా.**





**రామగుండం,మార్చి13(పీసీడబ్ల్యూ న్యూస్):** గురువారం రోజున CPI ML మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమ నేత అమరుడు కామ్రేడ్ యు రాములు 21వ వర్ధంతి సభను ఎన్టీపీసీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా CPI ML మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సంఘటిత సంఘటిత రంగ కార్మిక వర్గం కోసం తన ఊపిరి ఉన్నంతకాలం పోరాడిన గొప్ప విప్లవకారుడు కార్మికోద్యమ నేత కామ్రేడ్ యు.రాములన్న ఈనాడు మన మధ్య లేకపోవడం కార్మిక ఉద్యమానికి విప్లవోద్యమానికి తీరని లోటు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఎన్ టి పి సి అసంఘటితరంగా కార్మిక వర్గ శ్రేయస్సు కోసం అహర్నిశలు పోరాడి అనేక హక్కులు సాధించాడు. నేడు సింగరేణి సంస్థ ఎన్టిపిసి యాజమాన్యం కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చూస్తూ పోరాడి సాధించుకున్న హక్కుల పై దాడిని తీవ్రతరం చేస్తున్నది. కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నది. ఏ ప్రభుత్వం వచ్చినా కార్పోరేట్ శక్తుల చేతిలో బందీలుగా మారుతున్న పరిస్థితి ఉంది. కామ్రేడ్ యు రాములు పోరాట స్ఫూర్తితో ఈ ప్రాంతంలో బలమైన కార్మిక పోరాటాలు నిర్మించాలి. కామ్రేడ్ యు రాములు కలలు కన్న కార్మిక హక్కులకై, రాజీలేని పోరాటాలు కొనసాగించాలి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల నిర్మించుకున్న కామ్రేడ్ యు రాములన్న స్మారక స్తూపాన్ని తిరిగి నిర్మించుకునేందుకు విప్లవ శ్రేణులంతా ముందుకు రావాలని విప్లవ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలిపేందుకు స్థూపాన్ని తిరిగి నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో CPI ML మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం,గొల్లపల్లి చంద్రయ్య ,మార్త రాములు, కోడిపుంజుల లక్ష్మి, ఇనుగాల రాజేశ్వర్, తూళ్ళ శంకర్, కలవల రాయమల్లు, పెండ్యాల రమేష్, మార్త రాద తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

**● రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**హనుమకొండ,మార్చి13(పిసిడబ్ల్యూ న్యూస్):** మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



**టేక్మాల్, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మాట్ పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ 25 లక్షల నిధులు మంజూరు చేశారు. మంత్రి ఆదేశాల మేరకు జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి. టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ గురువారం పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాములో అభివృద్ధి అనేది కుంటుపడిందని మాటలు తప్ప చేతల్లో చూపలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి దామోదర రాజనర్సింహ హాయంలో ఆందోల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. పేదల పక్షాన పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సర్వాణి సరోజ మల్లేశం. మాజీ వైస్ ఎంపీపీ మంజుల రాజు గౌడ్.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజేష్ గౌడ్. మల్లేశం. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి. టేక్మాల్ పట్టణ అధ్యక్షులు భక్తుల కిషోర్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్ రెడ్డి. సీనియర్ నాయకులు బాలయ్య. వెంకట్రాంరెడ్డి. విట్టల్ రెడ్డి. అధికారులు ఎంపీడీవో విట్టల్. పంచాయతీ కార్యదర్శి మౌనిక. యువజన నాయకులు వినోద్ పాటిల్. గోపాల్. శ్రావణ్. శ్రీనివాస్. ధనుంజయ. నవాజ్ రెడ్డి. గణేష్. పోచయ్య. అవినాష్. కుమార్. తదితరులు పాల్గొన్నారు

## కొడవటంచ జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు



**భూపాలపల్లి జిల్లా: మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేగొండ మండలం కొడవటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మార్చి 14, 15 తేదీల్లో జరిగే వార్షిక జాతరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాము. భక్తుల సౌకర్యార్థం పరకాల, భూపాలపల్లి డిపోల నుండి ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు తెలిపారు. భక్తుల రద్దీని బట్టి అవసరమైనన్ని బస్సులు నడుపుతామని ఆమె పేర్కొన్నారు. సహాయం కోసం భూపాలపల్లి బస్ స్టేషన్ ఎంక్వయిరీ నంబర్: 7382854256 ను సంప్రదించవచ్చు.

## అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల్లో ఏప్రిల్ తొమ్మిది నుండి వార్షిక పరీక్షలు

**- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల్లో ఏప్రిల్ తొమ్మిది తారీఖు నుండి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పాఠశాలల విద్యా శాఖఉత్తర్వులు జారీచేసిందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మాట్లాడుతూ ఒకటో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు అందరికి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వార్షిక పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ ను విడుదల చేసారు. అలాగే పుల్కల్ లో ఉన్న మోడల్ పాఠశాలలో ఆరవ తరగతి లో ఎనభై సీట్లకు, ఏడు నుండి తొమ్మిదవ తరగతి వరకు ఖాలీగ ఉన్న సీట్లకు ఈ నెల ఇరవైయో తారీఖు చివరి తేదీ ఉన్న కారణంగా ప్రతీ ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సీట్లకు ఆన్ లైన్ ద్వారా అయితే www.telanganamscgg.gov.in ఈ వెబ్ సైట్ లోకి వెళ్ళి అప్లై చేసుకోవాలన్నారు.

## జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ ట్రెయినింగ్ ఇన్స్టిట్యూట్‌ను సందర్శించిన శ్రీనిధి ఒలంపియాడ్ హై స్కూల్ విద్యార్థులు



**జగిత్యాల, మర్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణంలోని అరవింద్ నగర్ కి చెందిన శ్రీనిధి స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, తదితర నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. తమ పెరెంట్స్ ఖచ్చితంగా హెల్మెట్ వాడేలా, సీట్ బెల్ట్ పెట్టుకొనేలా చూసే బాధ్యత మీపై ఉందని సూచించారు. జిల్లా పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పై షార్ట్ ఫిల్మ్ ను ప్రొజెక్టర్ పై వీక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన చిట్యాల పోలీస్

**చిట్యాల మార్చి 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం రాంనగర్ కాలనీ కి చెందిన గుర్రం శుశృత్ గత కొన్ని రోజుల క్రితం సంక్రాంతి సెలవులకు తన సొంత గ్రామానికి ఆర్టీసీ బస్ లో వస్తున్న సమయం లో తన సెల్ ఫోన్ పోగొట్టుకోగా వెంటనే చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా చిట్యాల పోలీస్ వారు CEIR పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ఫోన్ గుర్తించి రాంనగర్ కాలనీకి చెందిన గుర్రం సుశృత్ కి అప్పచెప్పిన చిట్యాల ASI సమ్మిరెడ్డి, కానిస్టేబుల్ లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు





# హెూలీ పండుగను ఆనందంగా జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, మర్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హెూలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హెూలీ వేడుకలు జరుపుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులకు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెూలీ రోజున పోలీస్ సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్, డ్రంక్ అండ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెూలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అధిక నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలుతీసుకోవడం తో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈసందర్భంగా ఎస్పి సూచించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## - మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి - స్కానింగ్ సెంటర్‌లను తనిఖీ చేసిన అధికారులు

**జగిత్యాల, మర్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి పుట్టే పసిపాప ఆడపిల్ల నా మగ పిల్లవాడా అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగిత్యాల ఆర్డిఓ ఏ మధుసూదన్ తో కలిసి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న మరియు పాత స్కానింగ్ సెంటర్స్ రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్లను, ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు స్కానింగ్ సెంటర్లలో పేషంట్ల సౌలభ్యం కోసం కనీస వసతులు, వెంటిలేషన్ సౌకర్యం, వెయిటింగ్ హాల్, నిబంధనల ప్రకారం ఉన్నాయా అని చూశారు. స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని సరిపోల్చారు. నిబంధనలకు లోబడి అన్ని సక్రమంగా ఉన్నట్లయితే ఆయా కేంద్రాల దరఖాస్తులను అనుమతి కొరకు సిఫారస్ చేస్తామని ఆర్డిఓ మధుసూదన్ గారు తెలిపారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు - లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, హెల్త్ సూపర్వైజర్ ఇండివర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: ప్రవీణ్ ఎబివిపి హాస్టల్ కన్వీనర్ పెద్దపల్లి

**● ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి ● విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి**

**పెద్దపల్లి మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):-** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్వర్యంలో బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని %ూదీవూ% విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ మాట్లాడుతూ "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు.తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు %దీజ,ాజ,ా% బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని



విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు.( ఉదా,, కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు).గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు, ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు.చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు,%ు×% కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు %ఎజ% లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను నియమించలేదన్నారు.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,%ు×%, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు.వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ నగర కార్యదర్శి అజయ్ నాయకులు అరవింద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

**● ప్రణయ్ హత్యకేసులో న్యాయమే గెలిచింది ● కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కండి ● కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** మార్చి 19న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని చేవెళ్ల ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం బడ్జెట్ సరిపడు నిధులు కేటాయించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం సంగారెడ్డిలో కేవల్ కిషన్ భవన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు అతిమెల మాణిక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా దళిత నిరుద్యోగులకు 12 లక్షల రూపాయలతో అంబేద్కర్ అభయహస్తం ఇస్తామని ప్రకటించిందని దానికి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు. ఏటా 750 కోట్ల రూపాయలు అంబేద్కర్ అభయస్థం స్కీముకు ఇస్తామన్న మాట నిలబెట్టుకో లేదన్నారు. దళితుల కోసం మూడు కార్పొరేషన్లు నియమిస్తామన్న మాట






నీటిమూటలాగా మారిందన్నారు కుల దురహంకార హత్యలు పెట్రేగిపోతున్నాయని కులాంతర వివాహితుల రక్షణ చట్టం కోరుతూ తెలంగాణ అసెంబ్లీ తీర్మాణం చేయాలన్నారు ఇటీవల నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టులో ప్రణయ్ హత్య కేసులో కుల దురహంకారులకు చంప చల్లుమనే తీర్పు వచ్చిందన్నారు తీర్పు అట్టడుగు వర్గాలకు ఒక ధైర్యాన్ని భరోసాను ఇస్తుందన్నారు తీర్పు పట్ల కెవిపిఎస్ హర్షం వ్యక్తం చేస్తుందన్నారు ఏప్రిల్ నెలలో మహనీయుల మాసంగా ప్రకటించుకుని పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించనున్నట్లుచెప్పారు కుల వివక్ష అంటరానితనం పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు చేపట్టనున్నట్లు చెప్పారు రాష్ట్రంలో నేటికీ హెూటల్లో రెండు గ్లాసుల పద్ధతి దేవాలయ ప్రవేశం లేకపోవడం కొన్ని గ్రామాలలో బతుకమ్మ ఆడనీయకపోవటం రచ్చబండల మీద కూర్చొనియ్యకపోవడం పట్టణ ప్రాంతాలలో దళితులకు ఇల్లు అద్దెకి ఇవ్వకపోవడం వంటి వివక్ష రూపాలు కొనసాగుతున్నాయని చెప్పారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు పూలే అంబేద్కర్ జన జాతరలు ఏప్రిల్ నెల మొత్తం నిర్వహిస్తామన్నారు.కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అతిమెల మాణిక్యం మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో నేటికీ కులవక్ష కొనసాగుతుందన్నారు దేవాలయ ప్రవేశం లేని గ్రామాలున్నాయని చెప్పారు దళితుల పట్ల చిన్నచూపు చూస్తు అవమానిస్తున్నారని అయన చెప్పారు సంగారెడ్డి సిటీలో సైతం దళితులకు ఇండ్లు అద్దకు ఇవ్వడం లేదని వాపోయారు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారంగా కుల వివక్ష ఉన్న గ్రామాలను గుర్తించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కళాకారుల చేత కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రత్యేక క్యాంపేయన్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పెద్దాపురం అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్ ప్రవీణ్ దాస్ రాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్పిలకు సన్మానం



**పరకాల, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాలలోని ప్రవేట్ వేడుకల మందిరంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశ జనాభాలో 50%ఉన్న మహిళలకు ఉద్యోగ,రాజకీయ,ఉపాధి రంగాలలో సమాన అవకాశలు కల్పించాలని అన్నారు. సమాన అవకాశలు కల్పిచినప్పుడే సాధికారత సాధ్యమని అన్నారు. అదేవిదంగా పరకాల ఏసీపీ టి.సతీష్ బాబు మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం వివిధ శాఖలతో పాటు పోలీస్ శాఖ కూడా పని చేస్తుందని,అవసరత ఉన్న మహిళలు పోలీసుశాఖను సంప్రదించాలని అన్నారు. సర్వో దయ యూత్ ఆర్గనై జేషన్



ఆర్పి అల్లె జ్యోతినీ సన్మానం చేస్తున్నాసర్వోదయ యూత్ ఆర్గనైజేషన్

కార్యదర్శి డా. పి.దామోదర్ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలనుండి సంస్థ మహిళ సంక్షేమం,అభివృద్ధి కోసం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని,ఆర్థికంగా సహాయం అందించడానికి వడ్డీలేని రుణాలు,వృత్తి నైపుణ్య శిక్షణలు,మహిళా సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఒంటరి మహిళలకు,వితంతువులకు,గృహ హింస కు గురైన మహిళలకు అండగా నిలిచి వారి హక్కులకోసం,అభివృద్ధి కోసం పని చేయడం జరుగుతోందని అన్నారు. తదనంతరం ఆర్పీలు కడారి అమరావతి, అల్లె జ్యోతి రాణి, కోగిల సునీత, గడ్డం ఉమలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందిర, రవీందర్, శ్రీలత, మెప్మా ఏడిఎంసీ సతీష్, ఆముదాల మల్లేశం గౌడ్, సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి,భారతి,సరిత,రాధా పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

- మార్చి 26న ఢిల్లీలో ధూంధాం
- విలేకరుల సమావేశంలో డాక్టర్ జేరిపోతుల పరశురామ్




**ఖమ్మం, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులతో జరగనున్న " ధూం దాం " కార్యక్రమానికి పెద్ద ఎత్తున కవులు కళాకారులు ప్రజలు తరలి రావాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పిలుపు నిచ్చారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరుశురాం మాట్లాడుతూ... న్యాయమైన డిమాడ్ లక్ష్యాసదానకు సంపూర్ణ మద్దతూగా ఎంపీలు,రాజ్యసభ సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు ప్రజలు ప్రజాస్వమిక వాదులు రాబోతున్నారని తెలిపారు. 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని, ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే ఆయన విస్మరించడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుందని,అంబేద్కర్ త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగే పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవప్రజాసంఘాల రాష్ట్ర కో ఆర్డినేటర్ పాలకుర్తి కృష్ణ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రునాయక్, కంబంపాటి రాజారత్నం నరపోగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 15 నుండి ఒంటి పూట బడులు

- ప్రభుత్వ నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు



**ఖమ్మం, మార్చి 13 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** రాష్ట్రంలో ఎండలు తీవ్రమైన నేపథ్యంలో మార్చి 15 నుండి ప్రభుత్వం ఒంటిపూట బడులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు కూడా క్రమం తప్పకుండా ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను ప్రతి ప్రైవేటు స్కూల్ కచ్చితంగా పాటించాలని అన్నారు. విద్యాశాఖ నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్స్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు నిబంధనలను కచ్చితంగా అమలు పరచాలని, ఆదిశ గా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలు ఉన్న దృష్ట్యా, పాఠశాల విద్యార్థులు ఎండ తీవ్రతలను తట్టుకునే విధంగా ఆయా స్కూల్లో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, చిన్నపిల్లలకు వడ దెబ్బలు తగలకుండా ఓఆర్ఎస్ ద్రావణంను కూడా పాఠశాలయాజమాన్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో కొంతమంది విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కై పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా సెలవుల్లో పాఠశాలలు నడుపుతున్నప్పటికీ అధికారులు ఆయ పాఠశాల యజమానిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం పై అనేక అనుమానాలు వ్యక్త మవుతున్నాయని అట్టి విద్యాశాఖ అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. కోటేశ్వరావు, నాగరాజు, ఎస్ చౌదరి, సురేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పోషించని కొడుకులపై జగిత్యాల ఆర్డీవోకు తల్లిదండ్రుల ఫిర్యాదు



**జగిత్యాల, మర్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోషించక వేధింపులకు గురిచేస్తున్న ఇద్దరు కొడుకులపై మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య (75,) నిమ్మ భూమక్క (73) అనే వృద్ధ తల్లిదండ్రులు గురువారం జగిత్యాల డివిజన్ ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ను కలిసి తన గోడు వెళ్ళబోసుకున్నాడు. ఈ సందర్భంగా ఆ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వెళ్ళగా ఆయన సాయం తో ఆర్డీవో కు తమ గోడు వినిపిస్తూ విలపించారు. తమకు ఇద్దరు కొడుకులని పెద్ద కొడుకు మాడ రాజరెడ్డి, చిన్న కొడుకు నిమ్మ వెంకటేష్ లకు చెరి 2 ఎకరాల 12 గుంటల భూములు పంచి ఇచ్చానని, అంతే కాక చెరి ఒక ఇల్లు కట్టించానని, తల్లిదండ్రులమయిన మాకు మాత్రం వారి నివాసాల్లో చోటివ్వలేదని, చిన్న కొడుకు ఇంటి ముందున్న చిన్న గది లో ఉంటున్న తమకు ఇద్దరు కొడుకులు తిండి పెట్టడం లేదని, చక్కెర, బీపీ. వ్యాధులతో బాధలు పడుతున్నామన్నారు. మా పేరిట ఉంచుకున్న 26 గుంటల భూమిని మేము సాగు చేసుకోనీయకుండా ఇద్దరు కొడుకులు అడ్డుకోవడమే కాకుండా మాకు గ్రామ పెద్ద మనుషుల ముందు ఇద్దరు కొడుకు లు కలిసి ఏడాదికి రూ.50 వేలు పోషణ,వైద్య ఖర్చుల కింద ఇస్తామని ఒప్పందం కాగా డబ్బులు ఇవ్వాలని అడిగితే తీవ్రంగా మా భార్యాభర్తలను కొడుతున్నారని, మా పేరిట ఉన్న భూమిని సైతం సాగు చేసుకొనకుండ ఇద్దరు కొడుకులు అడ్డుపడుతున్న పరిస్థితి లో అనారోగ్యంతో బాధలు పడుతున్న తాము పోషణ, వైద్య ఖర్చుల కోసం పలు ఇబ్బందులు పడుతున్నామని, మా ఇద్దరు కొడుకుల నుంచి చెరి రూ.25 వేలు ఇప్పించాలని, మా పేరిట ఉన్న 26 గుంటల భూమిని మేమే సాగు చేసుకునేలా మా ఇద్దరు కొడుకులపై చట్టపర చర్యలు తీసుకోవాలని వేడుకొన్నారు. ఆర్డీవో వెంటనే స్పందించి కనికరం లేని ఆ ఇద్దరు కొడుకులపై వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి), సెక్షన్ 4(1), సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదుకు, వారికి నోటీసులు జారీకి ఆదేశించారు. వయో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని, విస్మరిస్తే జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆ తల్లిదండ్రుల వెంట వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కాన్సిలియేషన్ అధికారి హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఆ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు అంశాలపైన సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన మండల ప్రత్యేక అధికారి జయరాజు





**ములుగు జిల్లా, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఏటూరునాగారం గారి ఆదేశముల మేరకు గోవిందరావుపేట మండలము లోని సమస్త పంచాయతీ కార్యదర్శులు అందరికి తెలుపునది ఏమనగా గ్రౌండ్ వాటర్ పథకం ద్వారా ఏజెన్సీ నాన్ ఏజెన్సీ గిరిజనులకు 2 రెండు ఎకరాలు ఆపైన పట్టా కల్గిన రైతులు ఆధార్ కార్డు పట్టా జిరాక్స్ ఉపాధి జాబ్ కార్డు రేషన్ కార్డు ఆధారాలు కల్గి ఉన్న రైతులకు బోర్ వెల్స్ సౌకర్యం సర్వే జరిపి మంజూరి కల్పించ బడుతుంది కావున ఏజెన్సీలో పిసా గ్రామ సభ, నాన్ - ఏజెన్సీలో జనరల్ గ్రామ సభలు తేదీ 20-3 -2025 వరకు నిర్వహించి తీర్మానం కాపీలను తేదీ 22-3- 2025 వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించిన పిదప కవరింగ్ లెటర్ ద్వారా ఐటిడిఏ పిఓ ఏటూరునాగారం కార్యాలయం లో సమర్పించిన వాటికి మంజూరీ ఇవ్వబడును మండల ప్రజాపరిషత్ కార్యాలయము గోవిందరావుపేట నందు శ్రీ బి జయరాజు మండల ప్రత్యేక అధికారి సమక్షమున అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశము నిర్వహించ నైనది ఈ సమావేశంలో రాబోవు వేసవి లో త్రాగునీరు సరఫరా ఉపాధి హామీ పనులు ఇందిరమ్మ ఇండ్లు పనులపై సమీక్షా సమావేశం నిర్వహించడమైనది అన్ని ప్రభుత్వ వసతిగృహాలలో పాఠశాలలో గుత్తి కోయిల గుంపులలో ఉపాధి హామీ పనుల జరుగుతున్న ప్రాంతాలలో త్రాగునీరు సరఫరా సక్రమంగా జరగాలని సూచించారు ఎక్కడైనా త్రాగునీరు సమస్య ఉన్నట్లయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలన్నారు గౌరవ ఎంపిడిఓ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో త్రాగునీరు సమస్య లేకుండా సక్రమంగా సరఫరా జరగాలని ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో త్రాగునీరు సరఫరా చేస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా చేయాలని ఆదేశించినారు మరియు ఎండ తీవ్రతలు పెరుగుతున్నందున మండలంలోని ప్రజలు ఉదయం 11:30 వరకు పనులు ముగించుకొని ఇండ్ల వద్దనే ఉండాలని సూచించారు ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీ సృజన్ కుమార్ ఎంపీ ఓ శరత్ బాబు మెడికల్ ఆఫీసర్ మధుగారు ఏపీవో ప్రసూన ఎంఈఓ దివాకర్ సాయి చందన ఎఇ ఆర్డబ్ల్యూఎస్ హాస్టల్ వసతి గృహాల వార్డెన్లు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ ఈసీ టిఏ లు ఎఫ్ఏ లు మరియు అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు

# కార్పెంటర్ల బంద్ పోస్టర్లు ఆవిష్కరణ



**ఖమ్మం, మార్చి 13 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** నగరంలో మూడు యూనియన్ల కార్పెంటర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 17 సోమవారం నుండి 26 బుధవారం వరకు జరిగే "బందు" కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు . నగరంలో కార్పెంటర్ వృత్తిలో కొనసాగుతున్నటువంటి మేస్త్రీలు , గత కొంతకాలంగా ఎలాంటి ఎదుగూ , బొదుగూ లేకుండా ఉన్నారని , దీనికి కారణం వర్కర్ల రేట్లు విపరీతంగా పెరిగినవి , నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి . మన వృత్తికి సంబంధించిన మిషనరీ పరికరాల రేట్లు మనకు అందుబాటులో లేకుండా పెరిగాయి . మనం చేస్తున్నటువంటి పనికి సంబంధించిన మెటీరియల్ రేట్లు కూడా చుక్కల్లో ఉన్నాయి కానీ మనం యజమానుల దగ్గర మాత్రం ఎన్నో ఏండ్ల క్రితం ఉన్నటువంటి రేట్లతోనే కొనసాగుతున్నాం . కరోనా వచ్చిన దగ్గరినుండి చూస్తే ఇవాళ ప్రతీదానికీ రేట్లు పెరిగాయి కానీ మన వృత్తికి సంబంధించిన గత కొన్ని సంవత్సరాలుగా రేట్లు పెరగలేదు . పెరగకపోగా ఉన్న రేట్లనే ఇంకా తగ్గించి ఇస్తున్నారు . మెటీరియల్ కి ఎంత రేటైనా పెట్టి కొంటున్నారు . కానీ మన దగ్గరికి వచ్చేసరికి మనకు సరైన రేటు ఇవ్వడం లేదు , ఇక్కడ మన శ్రమ ఎంత దోపిడీ జరుగుతుందో మనం గ్రహించి , ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఖమ్మం నగరంలో ఉన్నటువంటి కార్పెంటర్స్ సంఘాలన్నీ కూడా ఒక తాటిపైకి వచ్చి జె.ఎ.సి.గా ఏర్పడి మన వృత్తికి సంబంధించిన రేట్లని పెంచాలని కలిసికట్టుగా నిర్ణయించడం జరిగిందని , దాని పర్యవసానమే ఈ "బందు" కార్యక్రమం అని అన్నారు . దీనికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మిక సోదరులు సైతం మద్దతిస్తున్నారు . ఇది చాలా మంచి పరిణామం . కావున మన అన్ని సంఘాల కలయికతో ఏర్పడినటువంటి ఈ జె.ఎ.సి. పిలుపునందుకుని ఖమ్మం నగరంలోని ప్రతీ కార్పెంటర్ సోదరుడు ఈ బందులో పాల్గొని జయప్రదం చేసి మన హక్కులను కాపాడుకుందాం , మన యొక్క వృత్తి రేట్లను పెంచుకుందాం , మన జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకుందాం , మన కుటుంబాల ఉన్నతికీ , మన పిల్లల భవిష్యత్తు అభివృద్ధికి బాటలు వేసుకుందాం అని పిలుపునిచ్చారు . ఈ బందును ఉల్లంఘించిన వారికి రూ? 10,000/-లు వరకు జరిమానా తోపాటుగా తగు చర్యలు తీసుకొనబడును తెలిపారు . కార్పెంటర్స్ ఇబ్బందులు , బాధలు అర్థం చేసుకుని యజమానులు , బిల్డర్స్ మరియు తోటి కార్పెంటర్లు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ల జేఏసీ ఖమ్మం కన్వీనర్ బాణాల చిన్న వీరబ్రహ్మాచారి , కార్పెంటర్స్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షులు బాణాల వీరబ్రహ్మాచారి , ప్రధాన కార్యదర్శి సోమా నాగరాజు కుమార్ , కార్పెంటర్ మేస్త్రీలు %ఊ% వర్కర్స్ యూనియన్ ఖమ్మం అధ్యక్షులు దోనోజు పాపాచారి , ప్రధాన కార్యదర్శి దిగజర్ల వెంకన్న , ది ఖమ్మం నగర కార్పెంటర్స్ దూగోడ మిషన్స్ వర్కర్స్ యూనియన్స్ అధ్యక్షులు దోనోజు శ్రీనివాసాచారి , ప్రధాన కార్యదర్శి సందూరి నాగాచారి తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కామ దహనం

**జగిత్యాల, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద హిందూ వాహిని ఆధ్వర్యంలో గురువారం రాత్రి 7 గంటలకు. కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హెూలీ పండగ జరగడం ఆనవాయితీ. కామ దహన కార్యక్రమం లో భాగంగా సమిధలను ఒకచోట పేర్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ కాముని పాటలతో ఆనందంగా నృత్యాలు చేస్తూ కామ దహనం చుట్టూ తిరుగుతూ భక్తిశ్రద్ధలతో భక్తి పాటలతో కామ దహనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని నాయకులు వేముల సంతోష్, సంతోషాచారి, హిందూ నాయకులు %ూజూ% రాజు, మాజీ కౌన్సిలర్ ఆరవ లక్ష్మి, అంకర్ సుధాకర్, చిట్ల గంగాధర్, వీరబత్తిని అనిల్, గాజోజు సంతోష్, బొందుకూరి శ్రీనివాస్, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.







# ఎస్సై మాధవ్‌కి శుభాకాంక్షలు తెలిపిన టీపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ శేఖర్ రావు

**హనుమకొండ, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని కేయూ పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మాధవ్ కి గ్రూప్ -1 ఎగ్జామ్ లో 505 మార్కులు సాధించినందు గాను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు టి-పిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు అధ్యక్షతన ఎస్సై మాధవ్ కి శాలువా తో సత్కరించి, స్వీట్ తినిపించి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఆత్మకూర్ వైస్ చైర్మన్ హసన్పర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాజీపేట మండల అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ ,ఐలయ్య, గుడిశాల సంధ్య, అర్జున్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



**హనుమకొండ, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** హెూలీ పండుగను పురస్కరించుకుని కలెక్టర్ పి. ప్రావిణ్య జిల్లా ప్రజలకు హెూలీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వే షాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూలీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ

**చిట్యాల మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రం టౌ%ఱ%న్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ గారి తాతగారైన బుర్ర కనకయ్య గారు మరణించినందున చిట్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల నాయకులు జిల్లా నాయకులు అందరూ కలిసి కనకయ్య గారి చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు%ౌ% వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య , జిల్లా కార్యదర్శి చిలకల రాయ కొమురు , చిట్యాల మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కామిడీ రత్నాకర్ రెడ్డి , మాజీ పిఎస్ఎస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మన్యం శ్రీనివాసరావు, పుల్ల రవితేజ , ఆకుల ఆది రెడ్డి, ఆకుల రవి , మాజీ సర్పంచ్ గజ్జి రవి , నాయకులు సిరిపురం కుమారస్వామి ,ఎండి రాజ్ మహమ్మద్ , శనగరపు భద్రయ్య, టీచర్ ఉమ్మగాని సత్యనారాయణ , గంగాధర్ రవి , ఆరేపల్లి నరసింహ రాములు ,శనిగరం మొగిలి, బైరం రామకృష్ణ , మాజీ సర్పంచ్ పుల్లూరి సతీష్, చిలుమల రాజమౌళి ,మొగిలి పుల్ల సమ్మయ్య , ఈగ కోటి సరిగమలు సది, బుర్ర కరుణాకర్ బుర్ర మల్లేష్ అల్లం రాజు , పిట్టల రామచందరు, కొక్కుల సదానందం తదితరులు పాల్గొన్నారు%ౌ





## ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

**కోరుట్ల మార్చి 13(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి యువజన వి భాగం సీనియర్ నాయకుడు తెలు గు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర వ ర్కింగ్ ప్రెసిడెంట్ గనవేని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని ని వేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ క ల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మా ట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవి త ఆయురారోగ్యాలతో సుఖ సం తోషాలతో వర్ధిల్లాలని రాష్ట్రానికి నిజామాబాద్ పార్లమెంట్ నియోజ కవర్గంలో ప్రజలకు మరింత సేవా చేయాలని ఆకాంక్షించారు. అనం తరం కవిత చల్లగా బ్రతకాలని వృద్ధులు ఆశీర్వదించారునాయకులు రంగు రామ గౌ డ్,సురకంటి తిరుపతి రెడ్డి, శ్రీనివా స్ రెడ్డి, రాజోజి సాయిరాం చారి, రాజన్న యాదవ్,కుందేళ్ల రాజేష్, బొల్లారపు నరహరి,ముడం పల్లి మహేష్,కుక్కుదుగు అశో క్,చెన్నూరి ప్రవీణ్, ఎండీ అశ్రఫ్,భై ర మధు,బొమ్మెన శ్రీకాంత్, ఎండీ హుస్సేన్,మాధవేణి వెంకట స్వా మి,వృద్ధులు పాల్గొన్నారు

## ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి: జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**కోరుట్ల మార్చి 13(పీసీడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి పట్టణంలో జరుగుతున్న ఇంటి పన్ను వసూళ్లను జిల్లా కలె క్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెట్ పల్లి ప ట్టణ ప్రజలందరూ మున్సిపాలిటీకి కట్టాల్సిన పన్నులు సకాలంలో చె ల్లించాలని కోరారు అనంతరం అ ర్బన్ కాలనీలోని హెల్త్ సెంటర్ కొర కు స్థల పరిశీలన చేసినారు మున్సి పల్ కార్యాలయాన్ని సందర్శించి ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించినారు. ఆర్డీవో శ్రీనివాస్ ము న్సిపల్ కమిషనర్ టి మోహన్ తది తరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్యదర్శి

**మంథని: మార్చి 13(పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ప్రత్యేక పారిశుధ్యంలో భాగంగా మంథని మండలంలో గుంజపడుగు,నాగారం, మల్లెపల్లి,ఎగ్లాస్ పూర్ సూరయ్య పల్లి గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ఆకాస్మికంగా సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేసి గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరగాలని గ్రామాలలో సేకరించిన తడీ,పొడి చెత్తని శెగ్రిగేషన్ షెడ్డులో వేరు చేసి నాణ్యమైన కంపోస్ట్ ను తయారు చేయాలని గ్రామాలలో ప్రజలకు మంచి నీటి ఎద్దటి రాకుండా పంచాయతీ కార్యదర్శులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్మయం చేసుకొని నీటి ఎద్దటి లేకుండా చూడాలని ఇంటి పన్నుల వసూల్లు తేది:20.03.2025 వరకు 100% పూర్తి చేయవలెనని తదుపరి ఎల్ఆర్ఎస్ ఆర్జీదారులతో వ్యక్తిగతంగా ఇంటికి ఇంటీకి వెళ్ళి చరవాణి ద్వారా సంప్రదించి మార్చి31 లోపు రుసుము చెల్లించినచో 25% లబించే రాయితి పై అవగాహణ కల్పించి 31.03.2025 లోపు ఆర్జీ దారుల అందరితో ఎల్ ఆర్ఎస్ రుసుము చెల్లించేల చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించినారు. వారి వెంట డివిజనల్ పంచాయతీ అధికారి మంథని కె.సతీష్ కుమార్,మండల పంచాయతీ అధికారి శేషయ్య, సూరి సంబందిత పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు..



## వర్ధన్నపేట ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- సహజ సిద్ధ రంగులతో హోలీ

**జరుపుకోవాలి: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హనుమకొండ, మార్చి 13(పీసీడబ్ల్యూ న్యూస్):** హోలీ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు కార్యకర్తలకు.., వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రేమ ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే ఈ హోలీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, సహజ సిద్ధమైన రంగులతో సంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను ఆనందం తో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. హోలీ అనేది జీవితం, ప్రేమ మరియు రంగుల వేడుక. ప్రేమ, దయ, కరుణను వ్యాప్తి చేద్దాం.. ఈ ప్రపంచాన్ని మరింత అందమైన, సామరస్యపూర్వక ప్రదేశంగా మారుద్దాం అని అన్నారు. ఇతరులకు లేదా పర్యావరణానికి హాని కలిగించే ఏ చర్యలను నివారించి, పండుగను సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాకు,వ్యాపార కార్యకలాపాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా హోలీ వేడుకలను జరుపుకోవాలని వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ పిలుపునిచ్చారు.

## జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

- రంగుల హోలీ పండుగ మన జీవితంలో నూతన రంగులు నెలకొనాలి



**హనుమకొండ, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ జిల్లా, పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు హోలీ శు భాకాంక్షలు తెలియజేశారు. వసంతకాలం రాకను.., చెడుపై మంచి విజయాన్ని జరుపుకునే ఈ పండుగ మన జీవితంలో రంగులతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ఐక్యత, ప్రేమ, సోదరభావం యొక్క ప్రాముఖ్యతను తెలిపే ఈ హోలీ పండుగ అందరూ కలిసి వచ్చి ఆనందం, ఉత్సాహంతో జరుపుకోవాలని కోరారు. హోలీ అనేది జీవితం, ప్రేమ మరియు రంగుల వేడుక. ప్రేమ, దయ, కరుణను వ్యాప్తి చేద్దాం.., ఈ ప్రపంచాన్ని మరింత అందమైన మరియు సామరస్యపూర్వక ప్రదేశంగా మారుద్దాం అని అన్నారు. ఇతరులకు లేదా పర్యావరణానికి హాని కలిగించే ఏ చర్యలను నివారించి, పండుగను సురక్షితంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాకు,వ్యాపార కార్యకలాపాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా హోలీ వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, నాయకులకు,అధికారులకు,అనధికారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైబ్రంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ తరఫున పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

- పాంపాటి శ్రీకాంత్

**పెద్దపల్లి మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్ ):** పెద్దపల్లి : విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే లక్ష్యంతో వైబ్రంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. నిమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పిస్తూ, సమయ నిర్వహణ, ప్రణాళికా సిద్ధత వంటి కీలక అంశాలపై సూచనలు అందించారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు స్పెషల్ గైడెన్స్ కూడా ఇవ్వబడింది. పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి సాక్ష్యమివ్వగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని నిర్వాహకులు విద్యార్థులకు సూచించారు. ఈ అవకాశాన్ని అందించిన వైబ్రంట్ ఎడ్యుకేషనల్ సొసైటీకి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాంపాటి శ్రీకాంత్, పాత అచ్యుత్, పదాల విజేందర్ గౌడ్, కసనగొట్టు సాయి కిరణ్ పాల్గొన్నారు



## డిలిమిటేశన్ వల్లదక్షిణాది రాష్ట్రాలకు భారీ నష్టం

- బిజెపి కుట్రపూరిత చర్య
- తిప్పికొట్టనున్న దక్షిణాది రాష్ట్రాలు
- తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో మార్చి 22న చెన్నైలో సమావేశం
- సమావేశానికి బీఆర్ఎస్‌ను ఆహ్వానించేందుకు హైదరాబాద్ వచ్చిన డిఎంకే నేతలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తమిళనాడు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ, నీటి సరఫరా శాఖా మంత్రి కె.ఎన్. నెహ్రూ, రాజ్యసభ ఎంపీ ఎన్.ఆర్. ఎలాంగో బృందంతో తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సమావేశమయ్యారు. అనంతరం రెండు పార్టీల నేతలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ కేటీఆర్ మాట్లాడుతూ డిలిమిటేషన్ మీద దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాల్సిన సందర్భం ఇది. తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సమష్టిగా పోరాడినట్లయితే తప్పకుండా దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుంది. 1970–80 దశకంలో ఫ్యామిలీ ప్లానింగ్ బాగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ స్థానాలను కొత్తగా వచ్చిన సెన్సెస్ ప్రకారం నిర్ణయిస్తాం అనడం అన్యాయం. ఫలితంగా పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఈ విషయంలో తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్ తరఫున హాజరు కావాలని కేసీఆర్ ఆదేశించారు. కేసీఆర్ ఆదేశం ప్రకారం మార్చి 22న జరిగే సమావేశానికి హాజరై బీఆర్ఎస్, తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తాం. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మొదటి నుంచి ప్రశ్నిస్తున్నారు. అందుకే మార్చి 22న దక్షిణాదిలోని అన్ని పార్టీలతో చెన్నైలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఆ సమావేశంలో అన్ని పార్టీలతో చర్చించి ఉమ్మడి కార్యాచరణను ప్రకటిస్తాం. ఆ సమావేశానికి హాజరు అవుతామని బీఆర్ఎస్ చెప్పింది. అందుకు ధన్యవాదాలు.

## మురుగు నీటి సమస్య పరిష్కారానికి ఆదేశించిన కార్పొరేట్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు డివిజన్ పరిధిలోని బండ్లగూడ మార్ఫ్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ దృష్టికి. కాలనీ వాసులు తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేట్ మెట్టు కుమార్ యాదవ్ జి హెచ్అ ఎమ్ సి %ఐ+వీ% శివ కుమార్, మేనేజర్ అరుణ్ తో కలిసి మార్ఫ్ నగర్ కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. తదనంతరం అధికారులను ఆదేశించి, జి హెచ్ ఎమ్ సి యంత్రాంగాన్ని వెంటనే పిలిపించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సూచించారు. కాలనీలలో ఎటువంటి సమస్యలను ఎదుర్కొన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని స్థానిక ప్రజలను వారు కోరారు, వెంటనే స్పందించి తగు చర్యలు చేపడతామని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కాలనీవాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎమ్ సి డిజిఎమ్ శివ కుమార్, మేనేజర్ అరుణ్,%వాఖీూ% గోవింద్,%ఎవీబొ% జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో అలరించిన వీడ్కోలు

- విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే

**అనుకున్న లక్ష్యంతో చదివి ముందుకు వెళ్లాలి**



**రామడుగు, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో గురువారం రాత్రి పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత చైర్మన్ ఊట్కూరి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే అనుకున్న లక్ష్యంతో చదువుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో అలరించాయి.. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ చైర్మన్ ఊట్కూరి నరేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

